www.nagaranijam.com PRGI/RNI NO: APTEL/2013/54450

# నగరనిజం

అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక
www.nagaranijam.com

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

NN TV TELANGANA నగర నిజం

సంపుటి : 13 | సంచిక : 262 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 11 గురువారం, డిసెంబర్ 2025 | పేజీలు : 4+ | ₹ 3
Volume : 13 | Issue : 262 | Rangareddy | Editor : Yela.Purushotham | 11 Thursday , December 2025 | Pages : 4 + | Price : 3/-
Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

# ఆశీర్వదించండి... ఆపదలో, సాపదలో అండగా ఉంటా



- పాలకుడిగా కాదు... సేవకుడిగా పనిచేస్తా
- గ్రామంలో కనీస సౌకర్యాలు కల్పించేందుకు కృషి
- ప్రజా సమస్యలు తీర్చేందుకు నిరంతరం కృషి చేస్తా
- ప్రజలకు అందుబాటులో ఉండే నాయకులను ఎన్నుకోండి
- బ్యాట్ గుర్తుకు ఓటు వేసి సర్పంచ్ గా గెలిపించాలని విజ్ఞప్తి
- ముకునూర్ గ్రామ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి సన్నాయిల శిల్ప - ప్రేమాకర్
- ముకునూర్ లో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి మద్దతుగా ఇంటింటా ప్రచారం

**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 10 ( నగరనిజం ) :** తొలిసారిగా ప్రజాసేవకు అంకితమవుదామనే ఉద్దేశ్యంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్‌గా పోటీ చేస్తున్నానని, ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని ముకునూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి సన్నాయిల శిల్ప - ప్రేమాకర్ గ్రామ ప్రజలను కోరారు. ఎన్నికల్లో తనను సర్పంచ్ గా గెలిపిస్తే ప్రజల సమస్యలు తీరుస్థానని హామీ ఇచ్చారు. బుధవారం ఇబ్రహీంపట్నం మండలం ముకునూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సన్నాయిల శిల్ప - ప్రేమాకర్ గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బ్యాటు గుర్తుకు ఓటు వేసి తనను సర్పంచ్ గా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారంలో భాగంగా వారు మాట్లాడుతూ... మండలంలోని ముకునూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా మీ ముంగిటకు వస్తున్నట్లు పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ గా తనను గెలిపిస్తే ప్రజల సమస్యల పరిష్కారానికి, గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. మొదటిసారిగా ఎన్నికల బరిలో నిలుస్తున్నానని, గ్రామస్థుల మద్దతుతో కూడగట్టుకొని ప్రజల సహకారంతో నామినేషన్ వేసినట్లు తెలిపారు. గ్రామ ప్రజలకు తాము నిరంతరం అందుబాటులో ఉంటూ సైనికుడిలా సేవలందిస్తానని తెలిపారు. గ్రామ ప్రజలకు ఏ ఆపద వచ్చినా ఆదుకోవడంలో తాము ఎల్లప్పుడూ ముందుంటానని చెప్పారు. నిష్పక్షపాతంగా నిబద్ధతతో బాధ్యతాయుతంగా ఉండి గ్రామ సమస్యలను పరిష్కరించేందుకు సాయ,శక్తులా కృషి చేస్తానని తెలిపారు. గ్రామ ప్రజలకు తాము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. విద్య, వైద్యం ఉపాధి రంగాల్లో యువతకు సహాయం చేస్తూ ముందుకు వెళ్తానని చెప్పారు. యువతకు అన్ని విధాలా అండగా ఉంటానన్నారు. గ్రామ ప్రజలకు



చేదోడు,వాదోడుగా ఉండి సేవలను అందిస్తానని పేర్కొన్నారు. ప్రజా శ్రేయస్సు కోసం అహర్నిశలు పాటుపడతానని అన్నారు. గ్రామం కోసం, గ్రామాభివృద్ధి కోసం శ్రమించే నాయకుడిగా సర్పంచ్ గా గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. గ్రామంలో ప్రత్యేకంగా వాడవాడలా, గల్లిగల్లిలో కనీస వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా గ్రామానికి పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందించేందుకు అంకితభావంతో కృషి చేస్తానని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. అంగన్వాడి భవన నిర్మాణం కోసం కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ పాఠశాలను మోడల్ స్కూల్ గా అభివృద్ధి చేసి, గ్రంథాలయం ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. విద్యార్థులకు, యువకులకు క్రీడలు, వృత్తివిద్య కోర్సుల్లో శిక్షణ ఇప్పిస్తానన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందేలా కృషి చేస్తానని అన్నారు. వర్షాకాలంలో విద్యుత్ అంతరాయం కలగకుండా చూస్తానన్నారు. స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. కావున గ్రామ ప్రజలంతా ఆశీర్వదించి.. బ్యాటు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో తనను సర్పంచ్ గా గెలిపించాలని ఓటర్లను ఆయన అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారంలో గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.






## బిఆర్ఎస్ బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థికి మద్దతుగా బిజెపి నాయకులు ఎల్లేని సుధాకర్ రావు



**కొల్లాపూర్ డిసెంబర్ 10 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం)** ఉదయం బిఆర్ఎస్ & బిజెపి పార్టీ బలపరిచిన నార్లాపూర్ గ్రామ సర్పంచ్ బరిలో ఉన్న కొత్త జగపతిరావుకి మద్దతుగా బిజెపి నాయకులు ఎల్లేని. సుధాకర్ రావు నార్లపూర్ గ్రామానికి ర్యాలీగా విచ్చేసి, గాంధీ విగ్రహం దగ్గర ఓటర్ మహాశయులను ఉద్దేశించి మాట్లాడుతూ... ప్రస్తుత ప్రభుత్వం హామీలను నెరవేర్చలేదని మండిపడ్డారు. అదేవిధంగా కొత్త జగపతిరావుకి మీ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తుపై వేసి గెలిపించాలని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. అయితే గ్రామానికి సంబంధించిన మహిళలు సుధాకర్ రావుని, గ్రామ అభివృద్ధిలో గ్రామంలో ఇంతవరకు ఎలాంటి అభివృద్ధి జరగలేదని, గుడులు గోపురాళ్ల గురించి, అడగడం జరిగింది.

దానికి సుధాకర రావు స్పందిస్తూ....కచ్చితంగా మీరు ఒక తాటిపై ఉండి, మీ ఊరు గ్రామ సర్పంచిగా బిఆర్ఎస్, బిజెపి పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి అయినా కొత్త జగపతిరావుని గెలిపించుకుంటే గ్రామంలో ఉండే సమస్యలన్నీ తీరుస్తాడని, ఎ. సుధాకర్ రావు గ్రామ ప్రజలకు మాట ఇవ్వడం జరిగింది. అదేవి ధంగా నా వంతు సహకారంగా ఖచ్చితంగా గ్రామా నికి ఎలాంటి సమస్యలు ఉన్న కచ్చితంగా నేను సహకరిస్తానని గతంలో హనుమాన్ టెంపుల్ కు నేను సహాయం చేశానని అదేవిధంగా శివాలయం టెంపుల్ కి కూడా కచ్చితంగా నా వంతు సహకా రం ఉంటుందని ఎల్లేని సుధాకర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మరియు బిజెపి పార్టీ నాయకులు, పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ ప్రచా రంలో భాగంగా కూటమి అభ్యర్థి కొత్త జగపతిరావు మాట్లాడుతూ.... నాకు ఒక్క అవకాశం ఇవ్వాలని, అవకాశం ఇచ్చి మీ ఆశీస్సులతో నన్ను గెలిపిస్తే గ్రామాభివృద్ధి దిశగా నేను పనిచేస్తానని, గ్రామ ప్రజల సమక్షంలో ప్రమాణం చేశారు. కాబట్టి మీ అమూల్యమైన ఓటును ఉంగరం గుర్తుపై వేసి వేయించి అత్యధిక మెజారిటీతో నన్ను గెలిపిస్తారని మిమ్మల్ని వేడుకుంటున్నానీ సర్పంచ్ అభ్యర్థి కొత్త జగపతిరావు తెలిపారు.



## సికింద్రాబాద్‌లో దారుణం ..

- 13 ఏళ్ల బాలికపై నలుగు యువకులు సామూహిక అత్యాచారం



**హైదరాబాద్ డిసెంబర్ 10 (నగరనిజం న్యూస్) :** సికింద్రాబాద్‌లో దారుణం జరిగింది. 13 ఏళ్ల బాలికపై నలుగురు యువకులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. సెల్‌ఫోన్ సిగ్నల్ ఆధారంగా పోలీసులు ఓ లాడ్జిలో బాలికతో ఉన్న నిందితులను అదుపులోకి తీసుకున్నారు. నిందితుల్లో ఇద్దరి వయస్సు 19 ఏళ్ల చొప్పున, మరో ఇద్దరి వయస్సు 17 ఏళ్ల చొప్పున ఉందని తెలిపారు. సంగారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన బాలిక ఈ నెల 4వ తేదీన అదృశ్యమైంది. దాంతో తమ కూతురు (13) కనిపించడం లేదని బాలిక తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు సెల్ ఫోన్ సిగ్నల్ ఆధారంగా బాలిక సికింద్రాబాద్ పరిధిలోని ఒక లాడ్జిలో ఉన్నట్లు గుర్తించారు. అక్కడికి వెళ్లి నిందితులను అరెస్ట్ చేశారు.బాలిక ఈ నెల 8న సికింద్రాబాద్ బస్టాండ్ పరిసరాల్లో సంచరిస్తుండగా.. నిందితులు ఆమెకు మాయమాటలు చెప్పి లాడ్జికి తీసుకెళ్లారు. అక్కడ సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. పోలీసుల ప్రాథమిక విచారణలో ఈ విషయం వెల్లడైంది. నిందితులపై పోక్సో కేసు నమోదుచేసినట్లు పోలీసుల తెలిపారు.

## ఏక గ్రీవమైన సర్పంచ్ లకు ధ్రువీకరణ పత్రాలు అందచేత



**చౌటుప్పల్ డిసెంబర్ 10 (నగర నిజం) :** చౌటుప్పల్ మండల్ పరిషత్ కార్యాల యంలో స్థానిక సంస్థల ఎన్నికలలో ఏకగ్రీవమైన సర్పంచులకు ఎన్నికైన ధ్రువ పత్రాలు అందజే శారు. కొయ్య లగూడెం ఎన్నికల క్లస్టర్ అధికారి గిరిజర్ బాబు ఎన్నికైన ఎల్లం బావి సర్పంచ్ గంజి వనజా కృష్ణ, సర్పంచ్ గా ఎన్నికైన రిక్కల మహేందర్ రెడ్డి కి ధృవీకరణ పత్రాలు అందజేశారు. అనంతరం వారి అభిమానులు సర్పం చులను సత్కరించారు సర్పంచులు గంజి వనజా కృష్ణ,రిక్కల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ తాము తమ గ్రామాల అభివృద్ధికి తమ వంతు బాధ్యతగా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, పెద్దగోని రమేష్, బొబ్బిళ్ళ మురళి, కంది భూపాల్ రెడ్డి, సంద గళ్ళ సతీష్ గౌడ్,గోశిక వినయ్, బడుగు శ్రీనివాస్, గోశిక రవి, కాంశెట్టి చంద్రశేఖర్, ఎల్లం బావి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కంది రవికాంత్ రెడ్డి పాల్గొన్నారు.

## సర్పంచ్ ఎన్నికల సందర్బంగా పోలీసుల భారీ బందోబస్తు

- శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరగాలి డీసీపీ రాజేష్,



**షాద్ నగర్, 10 డిసెంబర్ (నగర నిజం):** కొత్తూర్ మండల వ్యాప్తంగా జరగనున్న సర్పంచ్ ఎన్నికలు ప్రశాంతంగా, అడ్డంకుల్లేకుండా సాగేందుకు పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. గురువారం (11వ తేదీ) జరిగే ఎన్నికల నేపథ్యంలో బుధవారం కొత్తూరు మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో పోలీసు అధికారుల సమక్షంలో ప్రత్యేక సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి శంషాబాద్ డీసీపీ యం.రాజేష్ ముఖ్య అతిథిగా హాజరై పోలీసు సిబ్బందికి ఎన్నికల నిర్వహణపై కీలక సూచనలు చేశారు. ప్రజలు భయపడకుండా, ధైర్యంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఎన్నికల సమయంలో ఎవరు ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడానికి ప్రయత్నించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కొత్తూరు సీఐ నరసయ్య మాట్లాడుతూ మండలంలోని 12 పంచాయతీల్లో మొత్తం 3 సీఐలు, 5 ఎస్ఐలు, 180 మంది సిబ్బందితో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని తెలిపారు.నాయకులు, కార్యకర్తలు పోలీసులతో సహకరించాలని, ఎన్నికలు నిష్పక్షపాతంగా జరిగేలా అందరూ ముందుకు రావాలని అధికారులు కోరారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ గంగారాం, సీఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ' 1 ' వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు కృషి

- అభివృద్దే ధ్యేయం, ప్రజాసేవే మా లక్ష్యం
- రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి కృషి
- గ్యాస్ పొయ్యి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి
- పోల్కంపల్లి 1వ వార్డు మెంబర్ అభ్యర్థి మాడుగుల కరుణాకర్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 10 ( నగరనిజం ) :** ఐదేళ్ల కాలంలో 1వ వార్డును అన్ని విధాలా అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని పోల్కంపల్లి గ్రామ 1వ వార్డు మెంబర్ అభ్యర్థి మాడుగుల కరుణాకర్ రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం మండలం పోల్కంపల్లి గ్రామంలో ప్రజల మద్దతుతో గ్రామపంచాయతీ ఎన్నికల్లో సీపీఐ(ఎం) పార్టీ బలపరిచిన 1వ వార్డు మెంబర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... తనను ఆశీర్వదించి.. గెలిపిస్తే 1వ వార్డును అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని తెలిపారు. వార్డులో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ, త్రాగునీరు, వీధిలైట్లు తదితర సమస్యలనూ పరిష్కరించేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారంతో పాటు అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తానన్నారు. వార్డులో రాజకీయాలకు అతీతంగా అభివృద్ధిలో ముందుకు పోతానన్నారు. 1వ వార్డు అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా అడుగులు వేస్తానని తెలిపారు. వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. గ్రామంలో 1వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు శాయ,శక్తులా కృషి చేస్తానని స్పష్టం చేశారు. వార్డు ప్రజలకు చేదోడు,వాదోడుగా ఉంటూ సేవలందిస్తానని అన్నారు. నిష్పక్షపాతంగా నిబద్ధతతో బాధ్యతాయుతంగా పనిచేస్తామని చెప్పారు. స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో గ్రామాన్ని, వార్డును అభివృద్ధి పథంలో నడిపేందుకు నిరంతరం కృషి చేస్తామన్నారు. కావున మీ అమూల్యమైన ఓటు గ్యాస్ పొయ్యి గుర్తుకు ఓటు వేసి తనను 1వ వార్డు మెంబర్ గా గెలిపించాలని ఓటర్లను ఆయన అభ్యర్థించారు. దయచేసి మంచి మనసుతో, మీ చల్లని దీవెనలతో ఆశీర్వదించి గ్రామాన్ని అభివృద్ధి చేసే అవకాశాన్ని కలిగించాలని గ్రామ ప్రజలను ఆయన కోరారు.

## వృద్ధుని అంత్యక్రియలకు వెస్సో సహాయం




**హైదరాబాద్ డిసెంబర్ 10 (నగరనిజం న్యూస్ ):** గుంటూరు జిల్లా ఫిరంగిపురానికి చెందిన వృద్ధుడు షణ్ముఖ చారి వడ్రంగి వృత్తి చేసుకునేవారు. కొద్ది రోజుల క్రితం వారు అస్వస్థతతో శివైక్యం చెందారు. అనారోగ్య సమస్యలతో వివాహం కాని ఆయన కొడుకు వెంకట బాల బ్రహ్మాచారి(40) ఎలక్ట్రీషియన్ గా చిన్న, చిన్న పనులు చేసుకుంటున్నారు కానీ ఆదాయం అతి తక్కువ.
అంత్యక్రియలకు తన వద్ద తగిన నిధి లేని పరిస్థితిలో బాల బ్రహ్మాచారి వెస్సో ట్రస్ట్ గురించి బంధుమిత్రుల ద్వారా తెలుసుకొని సహాయం అభ్యర్థించారు. వెస్సో ట్రస్టీలు స్పందించి, గౌరవ దాతల సహకారంతో, బాల బ్రహ్మాచారికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వెస్సో ట్రస్ట్ అధ్యక్షులు బంగారు తాతారావు మాట్లాడుతూ అంత్యక్రియలు వంటి పుణ్యకార్యానికి సహకారం అందిస్తున్న గౌరవ దాతలకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.

# మున్నూరుకాపు మహిళా విభాగంలో కొత్త నియామకాలు





- మహిళా శక్తికి సరికొత్త దిశ
- మహిళా నాయకత్వం బలోపేతానికి

### బండి పద్మక్క ముందడుగు

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 10(నగర నిజం ప్రతినిధి):** మున్నూరుకాపు మహిళా సంఘం రాష్ట్రవ్యాప్తంగా తన సేవా విస్తారాన్ని మరింత బలపరుస్తూ, కొత్త పదవీ నియామకాలను ప్రకటించింది. మహిళా సమాజంలో ఐక్యతను పెంపొందించడమే లక్ష్యంగా రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బండి పద్మక్క నూతన బాధ్యతలను ప్రకటించారు.మహిళా శక్తిని సమాజ అభివృద్ధి దిశగా నడిపించాలనే సంకల్పంతో ఈ నియామకాలు చేపట్టినట్లు ఆమె వెల్లడించింది. "మున్నూరుకాపు మహిళలు తమ సామాజిక బాధ్యతను గుర్తించి, ప్రతి ఇంటికి స్ఫూర్తిదాయకంగా నిలవాలి" అని పద్మక్క పేర్కొంది.శివరంజని -మేడ్చల్ జిల్లా మహిళా విభాగంఅధ్యక్షురాలు మున్నూరుకాపు మహిళా సంఘం మేడ్చల్ జిల్లాకు అధ్యక్షురాలిగా భూమ గారి శివరంజని బాధ్యతలు స్వీకరించింది.మహిళల ఐక్యత, అభివృద్ధి, సమాజంలో చైతన్యం పెంచే కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తానని తెలిపింది."మున్నూరుకాపు మహిళల గళం మరింత బలంగా వినిపించేలా జిల్లా స్థాయిలో విస్తృత కార్యక్రమాలు చేపడతాను" అని శివరంజని పేర్కొంది.ఆమె మాట్లాడుతూ "మహిళల విద్య, ఉపాధి, స్వయం సమృద్ధి, మరియు సామాజిక చైతన్యంపై దృష్టి సారించి ప్రతి గ్రామ స్థాయిలో సమన్వయ కమిటీలు ఏర్పాటు చేయాలన్నది నా లక్ష్యం. రాష్ట్ర అధ్యక్షురాలు బండి పద్మక్క ఆశీస్సులు నాకు ప్రేరణగా నిలిచాయి" అని తెలిపారు. ఇతర నియామకాల్లో కమటం శ్రీలత రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా, కొట్టే అరుణ మేడ్చల్ జిల్లా కార్యదర్శిగా, గాజుపాటి ఆండాలు జిల్లా కార్యవర్గ సభ్యురాలిగా, శీలం మమత శేరిలింగంపల్లి కన్వీనర్గా, తేలు సునీత డివిజన్ అధ్యక్షురాలిగా నియమితులయ్యా రు.నూతన బాధ్యతలు స్వీకరించిన మహిళా నాయకులు తమ నియామకాలపై సంతోషం వ్యక్తం చేశారు. సమాజ సేవ, మహిళా ఐక్యత కోసం కలిసి పనిచేస్తామని హామీ ఇచ్చారు. "మహిళా అభివృద్ధి అంటే కుటుంబ అభివృద్ధి, కుటుంబం అంటే సమాజ శక్తి" అని ఒకే స్వరంతో తెలిపారు.

### మహిళా సంఘం దృష్టి సమాజ మార్పు వైపు

మున్నూరుకాపు మహిళా సంఘం భవిష్యత్ ప్రణాళికలపై రాష్ట్ర అధ్యక్షురాలు బండి పద్మక్క వివరించింది. రాష్ట్ర స్థాయిలో శిక్షణ శిబిరాలు, మహిళా స్వయం సహాయక బృందాలకు ప్రోత్సాహం, యువతీ సాధికారత కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొంది. మహిళా సంఘం వేదికగా రాష్ట్రవ్యాప్తంగా సాంస్కృతిక, సామాజిక, విద్యా, ఆరోగ్య పరమైన సేవా కార్యక్రమాలు నిర్వహించి సమాజ అభివృద్ధికి తోడ్పడుతుందని తెలిపింది."మున్నూరుకాపు మహిళలు ఇక వెనుకడుగు వేయరు. ప్రతి ఒక్కరు నాయకత్వానికి సిద్ధంగా ఉన్నారు. ఆ శక్తి మన సమాజాన్ని మరింత గౌరవప్రదంగా నిలబెడుతుంది," అని పద్మక్క ఉత్సాహంగా పేర్కొంది.మహిళా శక్తి ం సమాజ శక్తి కొత్త పదవీదారులు ఈ నియామకాలతో మరింత ఉత్సాహంగా ఉన్నారు. సమాజ మార్పు, మహిళా సాధికారత, సేవా స్ఫూర్తి అనే మూడు స్తంభాలపై తమ ప్రయాణం కొనసాగుతుందని తెలిపారు.

## ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని పరిశీలించిన మండల ప్రత్యేక అధికారి డీఈఓ రమేష్ కుమార్

**నాగర్ కర్నూల్ జిల్లా డిసెంబర్ 10 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం)** ఈనెల 14వ తేదీన రెండవ దశ గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోస్టల్ బ్యాలెట్ ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రంలో చేపట్టిన ఏర్పాట్లను జిల్లా విద్యాశాఖ అధికారి మండల ప్రత్యేక అధికారి ఎ రమేష్ కుమార్ పరిశీలించారు. బుధవారం తిమ్మాజీపేట మండల పరిషత్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ సామాగ్రి పంపిణీకి అవసరమయ్యే ఏర్పాట్లను తిమ్మాజీపేట మండల కేంద్రం లోని గుడ్ షేపుడు ప్రైవేట్ పాఠశాలల లో ఈనెల 13వ తేదీన ఎన్నికల సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ చేసే డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఏర్పాట్లను ఆయన ఎంపీడీవో తో కలిసి పర్యవేక్షించారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ అత్యంత





బాధ్యతాయుతమైన ప్రక్రియ అని, ఈ ప్రక్రియలో పాల్గొనే ప్రతి ఉద్యోగి నిబంధనలను ఖచ్చితంగా పాటించాలన్నారు. ఎన్నికల సామాగ్రిని ఉద్యోగులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా బ్యాలెట్ పంపిణీ, స్వీకరణ జరగాలన్నారు. ప్రతి బండిల్పై సీల్, సంతకాలు వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఎన్నికల సామగ్రి పంపిణీ డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన కౌంటర్లు ఎన్నికల సామాగ్రి సరఫరా వ్యవస్థ, రిసెప్షన్ రూమ్ కార్యకలాపాలను పరిశీలించారు. సామగ్రి పంపిణీ సమయంలో ప్రతి పోలింగ్ బృందానికి అవసరమైన సామాగ్రి సమయానికి అందించేందుకు ప్రత్యేక డెస్కులు ఏర్పాటు చేయాలన్నారు. బృందాలు వచ్చిన క్రమానుసారం రిజిస్ట్రేషన్ నుంచి మెటీరియల్



పంపిణీ వరకూ మార్గదర్శకాలు పాటించాలన్నారు. ఎక్కడ ఆలసత్వం, అయోమయం తలెత్తకుండా తగిన సూచిక బోర్డులు, సహాయక కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా భద్రత, సీసీ కెమెరా పర్యవేక్షణ, పోలింగ్ సిబ్బందికి త్రాగునీరు, విశ్రాంతి గదులు, వైద్య అత్యవసర సదుపాయాల లభ్యతపై అడిగి తెలుసుకున్నారు.అంతకుముందు డిఈఓ రమేష్ కుమార్ మండల పరిధిలోని మరికల్ తిమ్మాజీపేట ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు పదో తరగతి విద్యార్థుల సామర్థ్యాలను డిఇఓ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ వెంట జిల్లా టెస్ట్ బుక్ మేనేజర్ నరసింహులు ఉన్నారు.

# మల్కారంలో కొత్త యాదగిరి రెడ్డి గెలుపు నల్లేరు మీద నడకేనా....?

- ఫుట్ బాల్‌కు ఎదురేలేదని భావిస్తున్న పరిశీలకులు



**రాజేంద్రనగర్,డిసెంబర్ 10 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని మల్కారంలో సిట్టింగ్ సర్పం చ్, ప్రస్తుత కాంగ్రెస్ మద్దతు దారు సర్పంచ్ అభ్యర్థి కొత్త యాదగిరి రెడ్డి గెలుపు నల్లేరు మీద నడికేనా....? మల్కారంలో ఫుట్ బాల్ కు ఎదురేలేదా....? అంటే అవు ననే సమా ధానం వస్తోంది. ఈసారి గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సిట్టింగ్ సర్పంచ్ కొత్త మాధవి రెడ్డి భర్త కొత్త యాదగిరి రెడ్డి గెలుపు నల్లేరు మీద నడికేనని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.మల్కా రంలో ద్విముఖ పోటీ నెలకొన్నప్పటికీ కొత్త యాదగిరి రెడ్డి గెలుపు దాదాపు ఖాయమైన ట్లేనని పరిశీలకులు భావిస్తున్నారు. శంషాబా ద్ మండలంలోని మల్కారం సర్పంచ్ పదవి కి కొత్త యాదగిరిరెడ్డి తో పాటు బిక్షపతి రెడ్డి పోటీ చేస్తున్నారు. సర్పంచ్ పదవికి పోటీపడుతున్న అభ్యర్థులు ఇద్దరు బలమైన నేతలే అయినప్పటికీ మొదటినుండి కొత్త యాదగి రిరెడ్డి గ్రామంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించడంలో సఫలీకృతమయ్యారు. గ్రామస్తులను ఏకం చేసి ఉదయం నుండి సాయంత్రం వరకు సుడిగాలి ప్రచారం నిర్వహించడంలో ఆయన సఫలీకృతం అయ్యా డని భావిస్తున్నారు. అయితే కొత్త యాదగిరి రెడ్డికి గట్టి పోటీ ఇస్తారు అనుకున్న ప్రత్యర్థి బిక్షపతి రెడ్డి చాప కింద నీరులా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.



గతంలో తాను సర్పంచ్ గా ఉన్నప్పుడు చేపట్టిన అభివృద్ధి పనులను చూసి ప్రజలు ఓట్లు వేస్తారని బిక్షపతి రెడ్డి గట్టి విశ్వాసంతో ఉన్నారు. అయితే బిక్షపతి రెడ్డి మల్కారం లో స్థానికంగా ఉండకపోవడం మైనస్ పాయిం ట్ గా పరిశీలకులు భావిస్తున్నారు. బిక్షపతి రెడ్డి గతంలో మల్కారం సర్పంచ్ గా ఐదేళ్లు సేవలందించి ప్రజల మన్ననలు పొందారు. అయితే ఆయన స్థానికంగా ఉండకపోవడం, హైదరాబాద్ లో స్థిరపడడమే కాకుండా గత పంచాయతీ ఎన్నికల్లో ఓడిపోయాక ఆయన తిరిగి మల్కారం గ్రామ ప్రజల వైపు తిరిగి చూడకపోవడం మైనస్ పాయింట్ గా పరిశీలకులు భావిస్తున్నారు. అయితే గత ఎన్నికల్లో సర్పంచ్ పదవికి తల సతీమణి కొత్త మాధవిని నిలబెట్టి గెలిపించుకున్న కొత్త యాదగిరి రెడ్డి ఈసారి ఎన్నికల్లో తానే బరిలో నిలిచారు. ఈ నేపథ్యంలో గడిచిన ఐదేళ్లు గ్రామ ప్రజలకు సేవ చేస్తూ గ్రామ ప్రజలతో సంబంధాలు కొనసాగిస్తూ వచ్చిన కొత్త యాదగిరి రెడ్డి కుటుంబం మరోసారి ఎన్నికల బరిలో దిగడంతో ప్రజలు ఇద్దరిలో ఎవరికి పట్టం కడతారన్నది ఆసక్తికరంగా మారింది. అయితే సిట్టింగ్ సర్పంచ్ భర్తగా కొత్త యాదగిరి కి ప్రజలు మరోసారి పట్టం కట్టే అవకాశాలు లేకపోలేదని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఈ నేపథ్యం లోనే ప్రచారం ముగింపు సందర్భంగా కొత్త యాదగిరిరెడ్డి గ్రామంలో భారీ బల ప్రదర్శన నిర్వహించడంలో సక్సెస్ అయ్యారు.

# మల్కారంలో నగర నిజం దినపత్రిక కథనం ప్రదర్శన






- ఎల్ఈడి స్క్రీన్ పై నగర నిజం కథనాన్ని ప్రదర్శించిన సర్పంచ్ అభ్యర్థి కొత్త యాదగిరి రెడ్డి
- ఆసక్తిగా తిలకించిన మల్కారం ప్రజలు
- ఆసక్తిగా తిలకించిన గ్రామ ప్రజలు

**రాజేంద్రనగర్,డిసెంబర్ 10 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని మల్కారం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొత్త యాదగిరిరెడ్డి నగర నిజం దినప త్రిక కథనాన్ని ఎల్ఈడి స్క్రీన్ పై ప్రదర్శించారు. ఈ మేరకు ఎన్ని కల ప్రచారంలో భాగంగా మల్కారం చౌరస్తా వద్ద ఏర్పాటుచేసిన భారీ ఎల్ఈడి స్క్రీన్ పై నగర నిజం దినపత్రికలో ప్రచురితమైన కథనాన్ని ప్రదర్శించారు. దీంతో గ్రామస్తులు ఎల్ఈడి స్క్రీన్ పై ప్రదర్శించిన దృశ్యాలను ఆసక్తిగా తిలకించారు. మల్కారం గ్రామ సర్పంచ్ గా పోటీ చేస్తున్న కాంగ్రెస్ మద్దతుదారు సర్పంచ్ అభ్యర్థి కొత్త యాదగిరిరెడ్డి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని ప్రకటించారు. దీనికి సంబంధించి "ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో మల్కారం రూపు రేఖలు మార్చేస్తా"అనే పతాక శీర్షికతో ఇటీవల నగర నిజం దినపత్రికలో వార్త ప్రచురితమైన విషయం తెలిసిందే. అయితే హైటెక్ హంగులతో ఎన్నికల ప్రచారాన్ని కొనసాగిస్తున్న సర్పంచ్ అభ్యర్థి కొత్త యాదగిరిరెడ్డి నగర నిజం దినపత్రికలో ప్రచురితమైన ప్రత్యేక కథనాన్ని భారీ ఎల్ఈడి స్క్రీన్ పై ప్రదర్శిస్తూ ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. దీంతో మల్కారం చౌరస్తాలో ప్రజలు ఈ ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు.

## గణేష్ కన్నె స్వామి ఆధ్వర్యంలో.రాజీవ్ గాంధీ నగర్‌లో అయ్యప్ప మహా పడి పూజలో సందడి

**నగర నిజం, జవహర్ నగర్, డిసెంబర్ 10:**రాజీవ్ గాంధీ నగర్ లో అయ్యప్ప భక్తులు నిర్వహించిన పడి పూజ వేడుకలో భక్తి శ్రద్ధలతో కార్యక్రమాలు చక్కగా జరిగాయి. ఈ మహా పడి పూజకు ముఖ్యఅతిథిలుగా మాజీ మినిస్టర్ చామకూర మల్లారెడ్డి తోపాటు మాజీ మేయర్ మెకల కావ్య కొండల ముదిరాజ్ హాజరై స్వామివారిని దర్శించుకున్నారు.స్థానిక అయ్యప్ప సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ పడి పూజలో పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు. స్వామి శరణం అంటూ భక్తులు నినాదాలు చేస్తూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు. ప్రత్యేక పూజలు చేసి అయ్యప్ప స్వామి అనుగ్రహం అందుకోవాలని భక్తులు కోరుకున్నారు.అయ్యప్ప భక్తుల అభ్యర్థనలు వినిపిస్తూ స్థానికుల సమస్యలను కూడా తెలుసుకున్నట్లు



సమాచారం. ఇలాంటి మంచి ఆధ్యాత్మిక కార్యక్రమాలకు అన్ని విధాలా సహకరించేందుకు సిద్ధమని ముఖ్య అతిథులు తెలిపారు.రాజీవ్ గాంధీ నగర్ మొత్తం స్వామి శరణం నాదాలతో మార్మోగుతుండగా భక్తులు ఆనందోత్సాహాలతో పాల్గొని పడి పూజను విజయవంతం చేశారు.

# మున్నూరుకాపు మహిళా విభాగం అధ్యక్షురాలుగా శివరంజని కొత్త నియామకం





- మహిళా నాయకత్వం బలోపేతానికి

## బండి పద్మక్క ముందడుగు

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 10(నగర నిజం ప్రతినిధి):** మున్నూరుకాపు మహిళా సంఘం రాష్ట్రవ్యాప్తంగా తన సేవా విస్తారాన్ని మరింత బలపరుస్తూ, కొత్త పదవీ నియామకాలను ప్రకటించింది. మహిళా సమాజంలో ఐక్యతను పెంపొందించడమే లక్ష్యంగా రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బండి పద్మక్క నూతన బాధ్యతలను ప్రకటించారు. మహిళా శక్తిని సమాజ అభివృద్ధి దిశగా నడిపించాలనే సంకల్పంతో ఈ నియామకాలు చేపట్టినట్లు ఆమె వెల్లడించింది. "మున్నూరుకాపు మహిళలు తమ సామాజిక బాధ్యతను గుర్తించి, ప్రతి ఇంటికి స్ఫూర్తిదాయకంగా నిలవాలి" అని పద్మక్క పేర్కొంది. శివరంజని- మేడ్చల్ జిల్లా మహిళా విభాగంఅధ్యక్షురాలు మున్నూరుకాపు మహిళా సంఘం మేడ్చల్ జిల్లాకు అధ్యక్షురాలిగా భూమగారి శివరంజని బాధ్యతలు స్వీకరించింది. మహిళల ఐక్యత, అభివృద్ధి, సమాజంలో చైతన్యం పెంచే కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తానని తెలిపింది. "మున్నూరుకాపు మహిళల గళం మరింత బలంగా వినిపించేలా జిల్లా స్థాయిలో విస్తృత కార్యక్రమాలు చేపడతాను" అని శివరంజని పేర్కొంది. ఆమె మాట్లాడుతూ "మహిళల విద్య, ఉపాధి, స్వయం సమృద్ధి, మరియు సామాజిక చైతన్యంపై దృష్టి సారించి ప్రతి గ్రామ స్థాయిలో సమన్వయ కమిటీలు ఏర్పాటు చేయాలన్నది నా లక్ష్యం. రాష్ట్ర అధ్యక్షురాలు బండి పద్మక్క ఆశీస్సులు నాకు ప్రేరణగా నిలిచాయి" అని తెలిపారు. ఇతర నియామకాల్లో కమటం శ్రీలత రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా, కొట్టే అరుణ మేడ్చల్ జిల్లా కార్యదర్శిగా, గాజుపాటి ఆండాలు జిల్లా కార్యవర్గ సభ్యురాలిగా, శీలం మమత శేరిలింగంపల్లి కన్వీనర్‌గా, తేలు సునీత డివిజన్ అధ్యక్షురాలిగా నియమితులయ్యారు. నూతన బాధ్యతలు స్వీకరించిన మహిళా నాయకులు తమ నియామకాలపై సంతోషం వ్యక్తం చేశారు. సమాజ సేవ, మహిళా ఐక్యత కోసం కలిసి పనిచేస్తామని హామీ ఇచ్చారు. "మహిళా అభివృద్ధి అంటే కుటుంబ అభివృద్ధి, కుటుంబం అంటే సమాజ శక్తి" అని ఒకే స్వరంతో తెలిపారు.

### మహిళా సంఘం దృష్టి ం సమాజ మార్పు వైపు

మున్నూరుకాపు మహిళా సంఘం భవిష్యత్ ప్రణాళికలపై రాష్ట్ర అధ్యక్షురాలు బండి పద్మక్క వివరించింది. రాష్ట్ర స్థాయిలో శిక్షణ శిబిరాలు, మహిళా స్వయం సహాయక బృందాలకు ప్రోత్సాహం, యువతీ సాధికారత కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొంది. మహిళా సంఘం వేదికగా రాష్ట్రవ్యాప్తంగా సాంస్కృతిక, సామాజిక, విద్యా, ఆరోగ్య పరమైన సేవా కార్యక్రమాలు నిర్వహించి సమాజ అభివృద్ధికి తోడ్పడుతుందని తెలిపింది. "మున్నూరుకాపు మహిళలు ఇక వెనుకడుగు వేయరు. ప్రతి ఒక్కరు నాయకత్వానికి సిద్ధంగా ఉన్నారు. ఆ శక్తి మన సమాజాన్ని మరింత గౌరవప్రదంగా నిలబెడుతుంది," అని పద్మక్క ఉత్సాహంగా పేర్కొంది. మహిళా శక్తి ం సమాజ శక్తి కొత్త పదవీదారులు ఈ నియామకాలతో మరింత ఉత్సాహంగా ఉన్నారు. సమాజ మార్పు, మహిళా సాధికారత, సేవా స్ఫూర్తి అనే మూడు స్తంభాలపై తమ ప్రయాణం కొనసాగుతుందని తెలిపారు.

# ముక్కిడిగుండం గ్రామంలో సిపిఎం పార్టీ అభ్యర్థి పార్వతమ్మను గెలిపించండి

- శివ వర్మ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి





**నాగర్ కర్నూలు జిల్లా డిసెంబర్ 10 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం)** కొల్లాపూర్ మండల పరిధిలో ముక్కిడి గుండం గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా సిపిఎం పార్టీ బలపరిచిన బూర్గం పార్వతమ్మను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరడం జరిగింది. ఇక్కడే ఉన్నా గ్రామంలో ప్రజా సమస్యల పైన నిరంతరం పోరాటం చేస్తున్న సిపిఎం పార్టీకి ప్రజలు పట్టం కట్టాలని వారి సందర్భంగా అన్నారు గ్రామంలో పోడు భూములు సాగునీరు త్రాగునీరు గ్రామం ఇరువైపులాలో ఉన్న వాగులపై బ్రిడ్జిలను నిర్మాణం కోసం రోడ్ల నిర్మాణం కోసం అనేక పోరాటాలు చేసిందన్నారు గ్రామానికి బస్సు సౌకర్యం కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేసిందని అన్నారు. సిపిఎం పార్టీ నిరంతరం ప్రజల కోసం పనిచేస్తా ఉంది ఒక్కసారి అవకాశం ఇచ్చి చూడండని, ముక్కిడి గుండం గ్రామ అభివృద్ధికి తోడ్పడుతామని వారు అన్నారు. ప్రశ్నించే గొంతుకైనా సిపిఎం పార్టీ అభ్యర్థికి ఓట్లేసి గెలిపించాలని వారు కోరారు నీతికి నిజాయితీకి మారుపేరైన సిపిఎం పార్టీ అభ్యర్థిని ఆదరిస్తారని ఆయన సందర్భంగా ప్రజల్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ సి పి ఎం పార్టీ మండల కార్యదర్శి శివవర్మ జిల్లా కమిటీ సభ్యులు ఎం తార సింగ్ దశరథం మండల నాయకులు బాల పేరు బాలు నాయక్ మాజీ ఉపసర్పంచ్ చంద్రు నాయక్ సాయి కృష్ణ గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# విధుల్లో నిర్లక్ష్యం వహించిన 17మంది సస్పెండ్



**వికారాబాద్,నగరనిజం:** వికారా బాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కన్నెర్ర చేశారు. గ్రామ పంచాయతీ ఎన్నిక ల విధుల్లో నిర్లక్ష్యం వహించిన 17 మందిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వు లు జారీ చేశారు. తాండూర్ కొడంగల్ లోని గ్రామ పం చాయతీ ఎలక్షన్ మొదటి విడత నే పథ్యంలో బ్యాలెట్ బాక్స్ డిస్ట్రి బ్యూషన్ సెంటర్లను వికారాబాద్ జి ల్లా కలెక్టర్ ప్రతీక్ జెన్, ఎస్పీ స్నేహ మెహర సందర్శించారు. మధ్యా హ్నం 3 గంటలైనా కొన్ని గ్రామాలకు బ్యాలెట్ బాక్స్ డిస్ట్రిబ్యూషన్ పం పించడంలో నిర్లక్ష్యం చేసిన అధికా రులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశా రు. ఎలక్షన్ డ్యూటీ లో గైర్హాజర్ ఉంటే చర్యలు తప్పవని హెచ్చరిం చారు. గ్రామపంచాయతీ ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహించిన ముగ్గు రు అధి కారులను జిల్లా కలెక్టర్ ప్రతీ క్ జైన్ సస్పెండ్ చేశారు. వివరాల్లోకి వెళ్తే బుధవారం బషీరా బాద్ మండల డిస్ట్రిబ్యూషన్ కేం ద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. కుల్క చర్ల మండలానికి చెందిన పటేల్ చె రువు తండా ఎస్జిటి మానస, నీటూరు ప్రాథమికోన్నత పాఠశాల స్కూ ల్ అసిస్టెంట్ నసీం రెహనా, పెద్దేము ల్ మండల్ ఎంపీపీఎస్ కు చెందిన స్కూల్ అసిస్టెంట్ అన్నపూర్ణ లకు గ్రామ పంచాయతీ ఎన్నికలకు సం బంధించి పోలింగ్ అధికారులుగా నియమించడం జరిగింది.

# ఎలాంటి ఆటంకాలకు అవకాశం లేకుండా ఎన్నికలు నిర్వహించాలి

**హైదరాబాద్,నగరనిజం:** ఎలాంటి ఇ బ్బందులకు అవకాశం ఇవ్వకుండా మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను నిర్వహిం చాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. బుధవారం ఆమె గట్టుప్పల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎన్నికల పంపిణీ, స్వీకరణ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఎన్నికల సామాగ్రి పంపి ణీకై ఆయా రూట్ల వారిగా ఏర్పాటు చేసిన టబుళ్ళు, స్టాచ్యుటరి, నాన్ స్టాట్యూచరి పేపర్లు, ఓటరు కంపా ర్ట్మెంట్ మెటీరియల్, ఇండెలిబుల్ ఇంక్, ఇతర సామా గ్రిని పరిశీలించా రు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డీ.ఆర్ సీ అధికారులకు పలు సూచనలు చేస్తూ పిఒలు డైరీ జాగ్రత్తగా రాసేలా తెలియజేయా లని, అదేవిధం గా పోస్టల్ బ్యాలెట్, చాలెంజ్ ఓట్ల విష యంపై ఇబ్బందులు లేకుండా జాగ్ర త్త తీసుకోవాలని సూచించాలన్నారు.

# కాగజ్ ఘాట్ గ్రామపంచాయతీ 7వ వార్డు ఏకగ్రీవం

- 7వ వార్డు మెంబర్ గా

## కందుకూరి నాగేష్ ఎన్నిక



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 10 ( నగరనిజం ) :** మంచాల మండల పరిధిలోని కాగజ్ ఘాట్ మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో 7వ వార్డు ఏక`గ్రీవం అయ్యింది. 7వ వార్డు సభ్యులుగా సీపీఐ(ఎం) పార్టీ బలపరిచిన కందుకూరి నాగేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నికైన కందుకూరి నాగేష్ మాట్లాడుతూ... గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. 7వ వార్డు అభివృ ద్దే ధ్యేయంగా ముందుకు పోతానని చెప్పారు. గ్రామం లో, 7వ వార్డులో ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉం టానని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా అభి వృద్ధిలో ముందుకు సాగుతానని అన్నారు. వార్డులో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ, త్రాగునీరు, వీధిలైట్లు తదితర సమస్యలనూ పరిష్కరించేందుకు కృషి చేస్తాన ని స్పష్టం చేశారు. నిష్పక్షపాతంగా నిబద్ధతతో బాధ్య తాయుతంగా పనిచేస్తామని చెప్పారు. వార్డులో కనీస వసతులు, సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. వార్డు అభివృద్ధికి కంకణం బద్దులై పనిచేస్తానని తెలిపారు. స్థానిక సమస్యలను ప్రజాప్రతి నిధుల, అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో ఏకగ్రీవానికి సహకరించిన గ్రామ ప్రజలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# పెద్ద షాపూర్‌లో ద్విముఖ పోటీ

- నువ్వా నేనా అన్నట్లుగా తలపడుతున్న

## దేవులపల్లి సునీత గౌడ్, చెక్కల స్పందన ముదిరాజ్

- కత్తెరకు ఓటేస్తారా.... ఉంగరానికి జై కొడతారా...?
- ఓటరు తీర్పు పై సర్వత్రా ఉత్కంఠ

## నేడే ఓటరు తీర్పు



**రాజేంద్రనగర్,డిసెంబర్ 10 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని పెద్ద షాపూర్ సర్పంచ్ పదవికి ద్విముఖ పోటీ నెలకొంది. సర్పంచ్ పదవి కోసం పోటీపడుతున్న దేవులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్, చెక్కల స్పందన చంద్రశేఖర్ ముదిరాజ్ నువ్వా నేనా అన్నట్లుగా తలపడుతున్నారు. ఇద్దరు నేతలు హేమా హేమీలు కావడంతో పెద్ద షాపూర్ లో పోటీ వసవత్తరంగా మారింది. మరోవైపు హొరాహొరి పోరులో ఓటర్లు ఎవరికి పట్టం కడతారు అన్నది ఉత్కంఠ భరితంగా మారింది. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని పెద్ద షాపూర్ సర్పంచ్ పదవి ఈసారి బీసీ మహిళలకు కేటాయించారు. ఇక్కడ ప్రస్తుతం బీఆర్ఎస్ నేత శంషాబాద్ మండల్ మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ కుమారుడు చెక్కల చంద్రశేఖర్ ముదిరాజ్ సిట్టింగ్ సర్పంచ్‌గా ఉన్నారు. అయితే చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ ఇంతకు ముందు కొంతకాలం కాంగ్రెస్ పార్టీలో కొనసాగడంతో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత మాజీ సర్పంచ్ దేవులపల్లి సత్యనారాయణ గౌడ్ సర్పంచ్ పదవిపై ఆశలు పెంచుకున్నారు. అయితే కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ వచ్చిన చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ కుటుంబం ఇటీవల అనూహ్య రీతిలో గులాబీ గూటికి చేరారు. ఈ తరుణంలో సర్పంచ్ పదవి కోసం అటు దేవులపల్లి సత్యనారాయణ గౌడ్, ఇటు చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ కుటుంబాలు పోటీపడ్డాయి. ఇద్దరు నేతలు ఒకే పార్టీకి చెందిన వారు కావడం, సర్పంచ్ సీటును వదులుకోవడానికి ఎవరూ సిద్ధపడకపోవడంతో గులాబీ నేతల మధ్యన పోటీ నెలకొంది. దీంతో సర్పంచ్ పదవిని ఆశించిన గులాబీ నేత మాజీ సర్పంచ్ దేవులపల్లి సత్యనారాయణ గౌడ్ తాను కూడా అనూహ్య రీతిలో పార్టీ ఫిరాయించారు. ఈ మేరకు రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సమక్షంలో ఆయన హస్తం గూటికి చేరారు. ఈ నేపథ్యంలో మాజీ సర్పంచ్ చెక్కల చంద్రశేఖర్ ముదిరాజ్ సతీమణి చెక్కల స్పందన ను సర్పంచ్ పదవికి బరిలో దింపగా.... అటు కాంగ్రెస్ నేత, మాజీ సర్పంచ్ దేవులపల్లి సత్యనారాయణ గౌడ్ తన సతీమణి దేవులపల్లి సునీత గౌడ్ ను రంగంలో దింపారు. సర్పంచ్ పదవికి పోటీపడుతున్న చెక్కల స్పందన చంద్రశేఖర్ ముదిరాజ్ కు ఉంగరం గుర్తు రాగా....దేవులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్ కు కత్తెర గుర్తును కేటాయించారు ఎన్నికల అధికారులు. అయితే పెద్ద షాపూర్ సర్పంచ్ పదవి కోసం మొత్తం నలుగురు అభ్యర్థులు బరిలో నిలిచినప్పటికీ ప్రధాన పోటీ మాత్రం అటు చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ కోడలు చెక్కల స్పందన చంద్రశేఖర్ ముదిరాజ్, ఇటు దేవులపల్లి సత్యనారాయణ గౌడ్ సతీమణి దేవులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్ మధ్యనే నెలకొందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ సర్పంచ్ పదవిని దక్కించుకొని గ్రామంలో పట్టు నిలుపుకోవాలని ఇటు చెక్కలు ఎల్లయ్య ముదిరాజ్, అటు దేవులపల్లి సత్యనారాయణ గౌడ్ ఎత్తుకు పై ఎత్తులు వేశారు. ఈ మేరకు గ్రామపంచాయతీ ఎన్నికల్లో హొరాహొరీగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ వచ్చారు. ఓటర్లను ఆకట్టుకోవడానికి ఇద్దరు నేతలు సర్వశక్తులు ఒడ్డారు. సర్పంచ్ సీటు కైవసం చేసుకోవడానికి వ్యూహ ప్రతి వ్యూహాలతో చాప కింద నీరులా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మరోవైపు సర్పంచ్ పదవి కోసం పోటీ పడుతున్న నేతలు హేమా హేమీలు కావడంతో పెద్ద షాపూర్ ఎన్నికపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ప్రచార పర్వానికి తెరపడిన నేపథ్యంలో గురువారం నాడు ఓటర్లు తీర్పు ఇవ్వనున్నారు. ఈ నేపథ్యంలో పెద్ద షాపూర్ ఓటర్లు ఎవరికి జై కొడతారన్నది సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

# మియాపూర్‌లో ఉదయ్ కిరణ్ పరామర్శలు





- బాధిత కుటుంబాలకు ఆదరణా హస్తం

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 10 ( నగర నిజం ప్రతినిధి):** మియాపూర్ పరిధిలో చోటుచేసుకున్న రెండు వేర్వేరు దుర్ఘటనల్లో బాధిత కుటుంబాలను స్వయంగా వెళ్లి పరామర్శించిన యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు మరియు మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ శ్రీ యలమంచి ఉదయ్ కిరణ్ మానవతా విలువలకు నిలువెత్తు ప్రతీకగా నిలిచారు. బాధలో ఉన్న కుటుంబాలను ఆదుకోవడం, వారికి ఆర్థిక-మానసిక భరోసా ఇవ్వడం వంటి కార్యక్రమాలతో ఆయన సమాజంలో విశేష గుర్తింపు తెచ్చుకుంటున్నారు. మియాపూర్ ఎఫ్‌సీఐ కాలనీలో నివసించే రాజేష్ ఇటీవల జరిగిన ప్రమాదంలో తీవ్ర గాయాలు పొందిన విషయం తెలుసుకున్న వెంటనే ఉదయ్ కిరణ్ అక్కడికి చేరుకున్నారు. ఆయన గాయాల పరిస్థితిని స్వయంగా తెలుసుకుని, వైద్య చికిత్సలో అవసరమైన సహాయం అందిస్తామని కుటుంబానికి హామీ ఇచ్చారు. రాజేష్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, కుటుంబ సభ్యులను ధైర్యం చెబుతూ ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ ం "బాధలో ఉన్న వారిని ఆదుకోవడం మనందరి సామాజిక బాధ్యత. సమాజంలో ఒక్కరికైనా సహాయం అందితే అదే నిజమైన సేవ" అని తెలిపారు. అదే విధంగా, మియాపూర్ కృష్ణ సాయి అపార్ట్‌మెంట్‌లో నివసించే పెనుగొండ నవీన్ తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన విషయం తెలిసిన వెంటనే ఉదయ్ కిరణ్ వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి తండ్రి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ క్లిష్ట సమయంలో కుటుంబానికి అన్ని విధాలా తోడుగా ఉంటామని హామీ ఇచ్చారు. కుటుంబ సభ్యులు ఉదయ్ కిరణ్ చూపిన మానవత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భనల్లో స్థానిక నాయకులు శరత్, కృష్ణ, వంశీ, రత్నాచారి, ప్రవీణ్, వినోద్, వాసు, సతీష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలు మాట్లాడుతూ "ఉదయ్ కిరణ్ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తారు. ఆయన సేవా కార్యక్రమాలు చాలా మందికి ఆదర్శం" అని పేర్కొన్నారు. సామాజిక సేవ పట్ల యలమంచి ఉదయ్ కిరణ్ చూపిస్తున్న అంకితభావం ప్రజల్లో విశేష ఆదరణ పొందుతోంది. అనేక సేవా కార్యక్రమాల ద్వారా ఆయన ఇప్పటికే పేదలకు, అనాథలకు, వృద్ధులకు సహాయహస్తం అందిస్తున్నారు. మియాపూర్ పరిధిలో వివిధ కాలనీల్లో నిరుపేదలకు ఆహార పంపిణీ, వైద్య శిబిరాలు, విద్యార్థులకు విద్యా సహాయం వంటి కార్యక్రమాలను ఆయన ట్రస్ట్ తరచూ నిర్వహిస్తోంది. స్థానికులు అభిప్రాయపడ్డారు ం "ఇలాంటి నేతలు సమాజానికి అవసరం. ప్రజల బాధను తమదిగా భావించే నాయకత్వం చాలా అరుదు. ఉదయ్ కిరణ్ గారి వంటి సేవామూర్తులు మరెందరో ముందుకు రావాలి" అని. సామాజిక బాధ్యతను కర్తవ్యంగా భావించి, ఎప్పుడూ ప్రజల మధ్య ఉండే నాయకుడిగా యలమంచి ఉదయ్ కిరణ్ మియాపూర్ ప్రజల మన్ననలు పొందుతున్నారు. ఆయన చారిటబుల్ ట్రస్ట్ మానవతా మార్గంలో ముందుకు సాగుతూ అనేకమందికి ఆశాకిరణంగా మారింది.



# స్థానికత కలిగిన హెూంగార్డులను స్వరాష్ట్రాలకు బదిలీకి చర్యలు తెసుకోండి

**బిజెపి తెలంగాణా రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావుకు హెూంగార్డుల వినతి**



**హైదరాబాద్ డిసెంబర్ 10 (నగరనిజం న్యూస్ ):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నియమించబడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల స్థానికత కలిగిన హెూంగార్డు లను స్వరాష్ట్రాలకు బదిలీ చెయించేందుకు తగు చర్యలు తీసుకోవాలని హెూంగార్డు లు విజ్ఞప్తి చేసారు. ఈ మేరకు బిజెపి తెలంగాణా రాష్ట్ర అద్యక్షులు రామచంద్ర రావును కలిసి వినతి పత్రం, సమర్పించారు. గత 15 సంవత్సరాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నియమితులైన దారావు 400 మంది హెూంగార్డులు చాలీ చాలని రోజువారీ వేతనాలతో, కుటుంబాలకు రూరంగా ఉంటూ, తెలంగాణాలో విధులు నిర్వర్తిస్తున్నారని, వీరు ఆంధ్రప్రదేశ్ స్థానికత కలిగియున్నారు. ఇంటర్మీడి యటి వరకు వీరి చదువు ఆంధ్రప్రదేశ్ పూర్తి చేశారు. అందువల్ల వీరు తెలంగాణా లో నాన్ లోకల్ గా పరిగణించబడుతున్న కారణంగా తెలంగాణలోని కానిస్టేబుల్ సెలెక్షనో హెూంగార్డు ఇచే వెసులుబాటును కోల్పోతున్నారని పేర్కొన్నారు. ఆంధ్రప్ర దేశ్ కానిస్టేబుల్ సెలెక్షన్లో దరఖాస్తు చేసుకోగా, వీరి సర్వీసు తెలంగాణలో ఉంది గనుక ఆంధ్రలో "కోటా వరించదని చెబుతున్నారు. ఫలితంగా రెండు తెలుగు రాష్ట్రాలలో వీరు నష్టపోతున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చే రేషన్కారులు, ఇళ్లస్థలాలు, పక్కా గృహాలు వంటి తదితర అన్ని పథకాలు కోల్పోవడమేగాక, వీరి పిల్లల భవిష్యత్తు ప్రశ్నర్థకంగా మారుతోంది. వృద్ధాప్యంలో ఉన్న వీరి తల్లిదండ్రుల బాగోగులు చూసుకోలేక మరింత మానసిక వేదనకు గురవుతున్నారని పేర్కొన్నారు. దయచేసి తెలంగాణాలో పనిచేస్తున్న హెూంగార్డులు మనోవేదనను అర్ధం చేసుకుని ఆంధ్రప్రదేశ్ కు బదిలీ చేయవలసిందిగా కోరారు. అలాగే తెలంగాణా రాష్ట్రం స్థానికత కలిగి ఆంధ్రప్రదేశ్లో దాదాపు 200 మంది హెూంగార్డులు పనిచేస్తున్నారు. తెలంగాణా స్థానికత కలిగిన 200 మంది హెూంగార్డులను ఆంధ్రప్రదేశ్ కు బదిలీచేసి, ఆంధ్రప్రదేశ్ స్థానికత కలిగిన 200 మంది హెూంగార్డులను తెలంగాణకు బదిలీ చేయడంవలన ప్రభుత్వం మీద ఎటువంటి బడ్జెట్ భారం పడబోదని పేర్కొన్నారు .కావున ఆంధ్ర, తెలంగాణా రాష్ట్రాల స్థానికత కలిగిన హెూంగార్డులను వారి స్వరాష్ట్రాలకు బదిలీ చేసేందుకు తగు చర్యలు చేపట్టవలసిందిగా విజ్ఞప్తి చేసారు.

## అయ్యప్ప స్వాములకు అన్నదానం చేసిన మాదారం బ్రదర్స్







**షాద్‌నగర్, 10 డిసెంబర్ (నగర నిజం) :** కొత్తూరు మున్సిపాలిటీ కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్, మాదారం బ్రదర్స్ వారి తల్లి మాదారం పున్నమ్మ అమ్మ వర్ధంతి సందర్భంగా అయ్యప్ప స్వాము లకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కొత్తూరు హనుమాన్ దేవాలయంలో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. అయ్యప్ప భక్తులతో దేవాలయం సందడి చెంది భక్తి సౌరభాలు వెదజల్లింది. భక్తులకు నరసింహ గౌడ్ అన్నదాన సేవ అందించగా, భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మాదారం అనురాధ కృష్ణ గౌడ్, దాసరి నరసింహ, అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు ఎర్రవెల్లి నాగరాజు చారి, కొండ రెడ్డి విష్ణుమూర్తి, గోపి, నరసింహ, వడ్ల విఠల చారి, కిషోర్, పిట్టల శేఖర్ గౌడ్, కరెంట్ బాలు, జావాజీ వంశీ గౌడ్, మాదారం పరంధాములు గౌడ్, మాదారం గణేష్ గౌడ్, మాదారం ఉమేష్ చంద్ర గౌడ్, మాదారం కౌశిక్, మాదారం చేతన్ గౌడ్, బంటారం యశ్వంత్ గౌడ్, బైండ్ల శ్రీకాంత్, గౌడ్, పెండ్యాల అరుణ్, చరణ్, మాదారం కుటుంబ సభ్యులు మరియు అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



**రంగారెడ్డి జిల్లా, డిసెంబర్ 10 ( నగరనిజం ) :** గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో రంగారెడ్డి జిల్లాలోని రాజేందర్ నగర్ లోని ఈవీఎం గోడౌన్ త్రైమాసిక తనిఖీ నిర్వహించారు. భద్రపరిచిన బ్యాలెట్ యూనిట్ లు, ఎన్నికల సామాగ్రిని గదులను కలెక్టర్ సి.నారాయణ రెడ్డి రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భాంగా కలెక్టర్ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వివరాల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈవీఎంలు, బ్యాలెట్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్ గోదాము సీల్ ను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తెరిచి యంత్రాలను పరిశీలించడం జరిగింది. అనంతరం వారి సమక్షంలో సీల్ వేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాజేందర్ నగర్ ఆర్డీఓ వెంకట్ రెడ్డి, తహశీల్దార్, వేర్ హౌస్ ఇంచార్జీ బొమ్మ రాములు, సంబంధిత అధికారులు, రాజకీయ పార్టీలు బీజేపీ నాయకులు ఎన్.రవికుమార్, కె.సతీష్ కుమార్, ఏఐఎంఐఎం నాయకులు సయ్యద్ సిరాజ్, సీపీఐ నాయకులు ఎన్.నర్సింహా రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కె.బాల్‌రాజ్, అర్షద్, అబ్దుల్ బారీ, టీడీపీ నాయకులు ఎన్.వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఖర్చుల పరిమితి ఉల్లంఘిస్తే అభ్యర్థిత్వ రద్దు





- **మైక్ సెట్‌లు లౌడ్ స్పీకర్ల ర్యాలీకి అనుమతి తప్పనిసరి**
- **పంచాయతీ ఎన్నికల అబ్జర్వర్ చెన్నారెడ్డి**

**మహేశ్వరం, డిసెంబర్ 10 , (నగరనిజం) :** పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎన్నికల ఖర్చులను కచ్చితంగా నియమావళి మేరకు నిర్వహించాలని ఎన్నికల అబ్జర్వర్ చెన్నారెడ్డి తెలిపారు. బుధవారం కందుకూరు మండలం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక అవగాహన సమావేశంలో ఆయన అభ్యర్థులకు ఎన్నికల వ్యయాలకు సంబంధించిన విధి విధానాలను వివరంగా తెలియజేశారు. సర్పంచ్ అభ్యర్థులు గరిష్టంగా రూ, లక్షా 50, వేలు మాత్రమే ఖర్చు చేయాలని, వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్న అభ్యర్థులు రూ, 30,వేలు దాటకూడదని స్పష్టం చేశారు. ఖర్చుల పరిమితి ఉల్లంఘిస్తే అభ్యర్థిత్వ రద్దు వరకు చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో వాహనాలు, మైక్‌సెట్లు, లౌడ్‌స్పీకర్లు, ర్యాలీలు నిర్వహించడానికి తప్పనిసరిగా తహసీల్దారు కార్యాలయం నుంచి పర్మిషన్ తీసుకోవాలని సూచించారు. ఈ అనుమతులతో నిర్వహించిన కార్యక్రమాల ఖర్చులు కూడా మొత్తం ఎన్నికల వ్యయంలో లెక్కించబడతాయని ఆయన స్పష్టం చేశారు. పారదర్శకతకు, శాంతియుత ఎన్నికల నిర్వహణకు అభ్యర్థులు సహకరించాలని, ప్రతి ఖర్చును రోజువారీగా నమోదు చేసి ఎన్నికల అధికారులకు సమర్పించాలని చెన్నారెడ్డి అభ్యర్థులను కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థను సక్రమంగా నిలబెట్టడానికి నిబంధనల పాలన అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సరిత, సిఐ సీతారామ్, ఎస్ ఐ పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

# మజ్లిస్ పార్టీకి ప్రత్యేక ప్రయోజనం కోసమే జిహెచ్‌ఎంసీని విస్తరణ

- **కొత్త జిహెచ్‌ఎంసీ విస్తరణలో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలపై పన్నులు పెరుగుతాయి**
- **జీహెచ్‌ఎంసీ విస్తరణ నిర్ణయం తీసుకోవడం పూర్తిగా తప్పుడు పద్ధతి**
- **రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.5,50,000 కోట్ల పెట్టుబడులపై తీవ్రమైన సందేహాలు**
- **ఇందులో కంపెనీలను పరిశీలిస్తే డొల్ల కంపెనీలు కనపడుతున్నాయి**
- **ఎన్ని కంపెనీలతో అసలు ఒప్పందాలు జరిగాయి, వాటి విలువ ఎంత?**
- **అవి నమ్మదగిన సంస్థలేనా.. కాదా..? అనేది స్పష్టంగా చెప్పాలి**
- **బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు**



**హైస్దేరాబాద్ డిసెంబర్ 10 (నగరనిజమ్ న్యూస్ )**తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ శివార్లలోని 20 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లు, కీలక గ్రామ పంచాయతీలను జోడించి జిహెచ్‌ఎంసీని విస్తరించేందుకు నిర్ణయం తీసుకుంది. ఈ విస్తరణతో జీహెచ్‌ఎంసీ విస్తీర్ణం దాదాపు 2,000 చదరపు కిలోమీటర్లకు పెరిగి, మొత్తం 300 వార్డులుగా పునర్విభజన జరుగుతుందని,భారతీయ జనతా పార్టీ ఈ నిర్ణయాన్ని గతంలోనూ, ఇప్పటికీ స్పష్టంగా వ్యతిరేకిస్తోందని బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు స్పష్టం చేసారు. పార్టీ కార్యాలయం లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ ఈ విస్తరణ వెనుక నిజమైన ఉద్దేశం ప్రజా ప్రయోజనం కాదు-రాజకీయ స్వలాభం, మజ్లిస్ పార్టీకి ప్రత్యేక ప్రయోజనం కల్పించడం కోసమేనని ఆరోపించారు. 69 లక్షల ఓటర్లు ఉన్న జీహెచ్‌ఎంసీని అకస్మాత్తుగా కోటి 69 లక్షల జనాభా స్థాయికి తీసుకువచ్చి, హైదరాబాద్‌ను దేశంలోనే అతిపెద్ద నగరంగా మార్చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటిస్తోంది. కానీ నిజానికి-ఇప్పటికే జీహెచ్‌ఎంసీలోని అనేక వార్డుల్లో రోడ్లు సరిగా లేవు. సీవరేజ్ సిస్టమ్ లేదు. మౌలిక వసతులు సరిగ్గాలేవు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించకముందే, విస్తరణ పేరిట మరిన్ని ప్రాంతాలను చేర్చేలా రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేయడం అన్యాయం. ఇంతటితో ఆగకుండా, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల భూములను పెద్ద ఎత్తున ఇండస్ట్రియల్ ల్యాండ్‌గా కన్వర్ట్ చేయాలనుకోవడం మరో పెద్ద అన్యాయం. దీనిపై బిజెపి ఇప్పటికే అభ్యంతరం వ్యక్తం చేసింది. ప్రజల అభిప్రాయాలు వినాలని, హియరింగ్స్ నిర్వహించాలని, పబ్లిక్ డొమైన్‌లో పూర్తి వివరాలు ఉంచాలని డిమాండ్ చేశామన్నారు. కొత్త జిహెచ్‌ఎంసీ విస్తరణలో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలపై పన్నులు పెరుగుతాయి. ఇప్పటికే అనేక ప్రాంతాల్లో రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు, నీటి సరఫరా, విద్యుత్ వంటి అవసరమైన మౌలిక సౌకర్యాలు కూడా సరిగ్గా లేవు. అంతేకాదు.. సామాన్య రైతుల భూములు ఇండస్ట్రియల్ ల్యాండ్‌గా మారే ప్రమాదం ఉందన్నారు. హైదరాబాద్ ఒక గొప్ప నగరంగా ఎదగడం అనేది గర్వకారణంగా భావిస్తాం. కానీ ప్రజల అభిప్రాయాలు తీసుకోకుండా, ఆల్ పార్టీ మీటింగ్ నిర్వహించకుండా, పబ్లిక్ డొమైన్‌లో వివరాలు షేర్ చేయకుండా ప్రభుత్వం ఈ జీహెచ్‌ఎంసీ విస్తరణ నిర్ణయం తీసుకోవడం పూర్తిగా తప్పుడు పద్ధతి. కొత్తగా ప్రతిపాదించిన 300 వార్డుల విభజనలో స్పష్టంగా రాజకీయ ప్రయోజనం దాగి ఉంది. విస్తరణను మూడు భాగాలుగా చేస్తూ.. ప్రత్యేకంగా మజ్లిస్ పార్టీకి మేయర్, డిప్యూటీ మేయర్ పదవులు వచ్చేలా లైనప్ చేస్తూ.. రాజకీయ ప్రయోజనం కల్పించేందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లుగా తెలుస్తోందన్నారు. కొత్తగా జిహెచ్‌ఎంసీలో చేర్చబడే ప్రాంతాల ప్రజలు ప్రస్తుతం చెల్లిస్తున్న పన్నులతో పోలిస్తే దాదాపు రెట్టింపు మేరకు పన్నులు చెల్లించాల్సిన పరిస్థితి వస్తోంది. రోడ్లు, నీరు, విద్యుత్, డ్రైనేజ్ వంటి మౌలిక వసతులు సరిపోకపోయినా పన్నులు మాత్రం నగర స్థాయిలో చెల్లించే పరిస్థితికి తీసుకెళ్లడం అన్యాయం. గతంలో ముఖ్యమంత్రి డల్లాస్ కు వెళ్లి పెట్టుబడులు తీసుకొస్తామని చెప్పారు. డల్లాస్ నుంచి పెట్టుబడులు రాలేదు కాని.. ఇక్కడి ప్రజలను ఇబ్బందిపెడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి మున్సిపాలిటీల వరకు మొత్తం టాక్స్ స్ట్రక్చర్‌ను మార్చుతూ, ప్రజలపై భారాన్ని భారీగా పెంచడం, పారదర్శకత లేకుండా నిర్ణయాలను తీసుకోవడం- ఇవన్నీ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయి. ఈ సందర్భంగా.. హైదరాబాద్ ప్రజలకు మేం విజ్ఞప్తి చేస్తున్నాం..కొత్తగా జిహెచ్‌ఎంసీలో చేర్చబడుతున్న ప్రాంతాల్లోని ప్రతి ఒక్కరూ వారం రోజుల్లో తమ అభిప్రాయాలు, అభ్యంతరాలు తప్పనిసరిగా సమర్పించాలి. ఎందుకంటే రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఈ విస్తరణ-సాధారణ విస్తరణ కాదు. ఇది ప్రత్యేకంగా మజ్లిస్ పార్టీకి లబ్ధి చేకూర్చే కుట్ర. హైదరాబాద్ ప్రజలు ఈ రాజకీయ కుట్రను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా మజ్లిస్‌కు రాజకీయ లబ్ధి చేకూర్చే మాదిరిగానే నిర్ణయాలు తీసుకుంది. ఇప్పుడు అదే దారిని కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తోంది. మజ్లిస్ పార్టీ నాయకుల రాజకీయ భవిష్యత్తు బలపడేందుకు మాత్రమే తీసుకున్న నిర్ణయమిది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభల్లో మైబీ ముస్లిం అంటూ చేసిన వ్యాఖ్యల సంగతి అందరికీ తెలుసు. హైదరాబాద్‌ను మజ్లిస్ పార్టీ ఆధీనంలోకి నెట్టడం అన్యాయం. ఇది హిందూ-ముస్లిం సమస్య కాదు. ఇది పూర్తిగా అభివృద్ధి వర్సెస్ అవినీతి-లోపభూయిష్ట పాలన మధ్య జరిగే పోరాటం. అందుకే నగర ప్రజలందరూ అభివృద్ధిని అడ్డుకునే శక్తులకు వ్యతిరేకంగా నిలబడాలి. అందుకే దీనిపై ప్రజలందరూ తప్పనిసరిగా అభ్యంతరాలు వ్యక్తం చేయాలి. మొన్ననే రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్" పేరుతో గ్లోబల్ సమ్మిట్ నిర్వహించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు ఎప్పుడూ చెబుతారు.. దేశం ఎదగాలంటే, రాష్ట్రాలు కూడా అభివృద్ధి చెందాలని. ఆ ఆలోచనతో బిజెపి నుంచి కేంద్ర మంత్రులు కూడా ఈ సమ్మిట్‌కు హాజరయ్యారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ. 5,50,000 కోట్ల పెట్టుబడులపై తీవ్రమైన సందేహాలు ఉన్నాయి. ఇందులో కంపెనీలను పరిశీలిస్తే డొల్ల కంపెనీలు కనపడుతున్నాయి. సర్కార్ వెల్లడించిన కంపెనీల జాబితా పరిశీలిస్తే- వాటిలో చాలా సంస్థలకు దేశవ్యాప్తంగా ఎలాంటి గుర్తింపు లేదు. కొన్ని గతంలోనే బ్లాక్‌లిస్ట్ చేయబడిన కంపెనీలు. మరికొన్ని సంస్థలు తమకు ఉన్న మూలధనాన్ని కూడా సమర్థించుకోలేని స్థితిలో ఉన్నాయి. ఇలాంటి కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకుని, గ్లోబల్ సమ్మిట్ ను అతిశయోక్తిగా చూపించడం ప్రజలను తప్పుదోవ పట్టించే చర్య తప్ప మరొకటి కాదన్నారు. ఇంత భారీ సమ్మిట్ నిర్వహించి కూడా వాస్తవంగా ఎంత పెట్టుబడి వచ్చింది? ఏ కంపెనీ నిజంగా ఎంత ఇన్వెస్ట్ చేస్తోంది? ఆయా కంపెనీల చరిత్రను బయటపెట్టాలి. వీటిపట్ల ప్రభుత్వం నుంచి ఒక్క సరైన సమాధానం ఇవ్వడం లేదు. పారదర్శకత పూర్తిగా గల్లంతైంది. కాబట్టి, తెలంగాణ ప్రజలను మోసపర్చడానికి ప్రయత్నించవద్దు. ఎన్ని కంపెనీలతో అసలు ఒప్పందాలు జరిగాయి, వాటి విలువ ఎంత, అవి నమ్మదగిన సంస్థలేనా.. కాదా..? అనేది రాష్ట్ర ప్రభుత్వం స్పష్టంగా చెప్పాలి. గ్లోబల్ సమ్మిట్ అని పేరు పెట్టడం కాదు.. పెట్టుబడులు రావాలి. ప్రచార కార్యక్రమాలు కాదు-ప్రజలకు ప్రయోజనం చేకూరే నిజమైన అభివృద్ధి జరగాలి. మన విద్యార్థులకు, యువతకు ఉద్యోగాలు రావాలంటే నిజమైన కంపెనీలు, నమ్మదగిన పెట్టుబడులు అవసరం. కానీ ఇప్పుడు ప్రభుత్వం చేస్తున్న పని ఏమిటి? ఎక్కడో ఉన్న డొల్ల కంపెనీలతో, తనవాళ్లతో, బంధువులతో కలిసి ఒప్పందాలు కుదుర్చుకుని రూ. 5.5 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని చెప్పి ప్రజలను తప్పుదోవ పట్టిస్తోంది. ఐ గ్లోబల్ సమ్మిట్‌లో పేర్లు చెప్పిన కంపెనీల పూర్తివివరాలు పారదర్శకంగా బయటపెట్టాలి. ఆ కంపెనీల చరిత్ర ఏమిటి? వాటి మూలధనం ఎంత? అవి బ్లాక్‌లిస్ట్‌లో ఉన్న సంస్థలా? ప్రజల ముందు నిజాలు వెల్లడించాలని డిమాండ్ చేస్తున్నాం. హైదరాబాద్‌ను ప్రపంచంలోనే పెద్ద నగరమని చెబుతున్నారు. కానీ ఇటువంటి నకిలీ కంపెనీలతో ఒప్పందాలు చేస్తే హైదరాబాద్ ప్రపంచంలోనే పెద్ద మోసానికి గురైన నగరం అవుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులగణన గురించి మాట్లాడటం చూస్తుంటే.. ఆ విషయంలో కాంగ్రెస్ ద్వంద్వ వైఖరి బట్టబయలవుతోంది. గతంలోనే జవహర్‌లాల్ నెహ్రూ గారు స్వయంగా పార్లమెంట్‌లో కులగణనకి వ్యతిరేకమని స్పష్టంగా చెప్పిన విషయం రికార్డుల్లో ఉంది. 1931 లో బ్రిటీష్ ప్రభుత్వం చేసిన కులగణన తర్వాత.. ఒక్కరోజు కూడా కులగణన అవసరం గురించి కాంగ్రెస్ ఆలోచించలేదు. 1980లో మండల్ కమిషన్‌ను కూడా కాంగ్రెస్ వ్యతిరేకించింది. సామాజిక న్యాయం, సమానత్వం, వెనుకబడిన వర్గాల డేటా గురించి నిజంగా శ్రద్ధ ఉంటే.. అప్పుడు ఎందుకు వ్యతిరేకించారు? మన్మోహన్ సింగ్ గారు కూడా సోషల్ ఎకనామిక్ క్యాస్ట్ సెన్సస్ చేస్తామని చెప్పి-చివరికి దాన్ని గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్‌కు పంపి ఫైల్‌ను నిలిపేశారు. 5,000 కోట్ల రూపాయలు ఖర్చు చేసి చేసిన సర్వే రిపోర్టును ప్రజల ముందు ఉంచలేదు. కానీ ఈరోజు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు రాజ్యాంగబద్ధంగా కులగణన చేస్తామని పారదర్శకంగా ప్రకటించారు. దాంతో కేంద్ర ప్రభుత్వం స్పష్టంగా అనేక వివరాలు తెలుసు కునే అవకాశం వస్తుంది. ఏ వర్గానికి పథకాలు నిజంగా చేరుతున్నాయి? ఇంకా ఎవరికి మద్దతు లభించాలి? ఎంతమంది వెనుకబడిన వర్గాలకు ఇంకా సహాయం అవసరమవుతోంది? సమాజానికి నేరుగా ఉపయోగపడే, వాస్తవ పరిస్థితులు బయటపడే కులగణన ఇది. మోదీ ప్రభుత్వం చేస్తున్న కులగణన- సామాజిక-ఆర్థిక పురోగతికోసం. కానీ కాంగ్రెస్ పార్టీ కులగణన అంటే%ా% సామాజిక న్యాయం కాదు - పూర్తిగా రాజకీయ లాభం కోసం మాత్రమే. "గ్లోబల్ సమిట్" పేరుతో గోబెల్స్ స్టైల్లో ప్రచారం చేశారు. ఇప్పుడు మళ్లీ ఇదే గోబెల్స్ ప్రచారం కులగణన మీద చేస్తున్నారు. జిహెచ్‌ఎంసీ విస్తరణపై కూడా కాంగ్రెస్ గొప్పలకు పోయి ప్రచారం చేసుకోవడం.. కేవలం పబ్లిసిటీ కోసం నిర్ణయాలేనని ప్రజలకు అర్థమవుతోంది. కాంగ్రెస్ అంటే విభజన రాజకీయాలు, కాంగ్రెస్ అంటే కమిషన్స్, కాంగ్రెస్ అంటే కాంట్రాక్ట్స్ అన్న భావన ప్రజల్లో కలిగింది. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకంగా, ప్రజలకు నిజమైన న్యాయం జరిగేలా పాలన చేయాలి.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE